


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గుంటూరు పల్నాడు

శుక్రవారం 11 జులై 2025 - పేజీలు 8




- పల్నాడు జిల్లాలో ఒక్క కేసు నమోదు కాలేదు
- రేషన్ మాఫియాలో వైసీపీ నేతలకు ఏమాత్రం తీసిపోని కూటమి నేతలు
- ప్రచారమా, ఆచరణమా..?

# రేషన్ దొంగలపైన పీడీ యాక్ట్ ఎక్కడ?

పల్నాడు జిల్లాలో రేషన్ మాఫియా దొంగలపై పీడీ యాక్ట్ కేసుల.నమోదు అడ్రస్ లేకుండా పోయింది. ఎంతోమంది రేషన్ దొంగలను పట్టుకొని వారిపై అక్కడక్కడ 6 ఏ కేసులు నమోదు చేస్తున్నారే తప్ప పీడీ యాక్ట్ కేసులు లేకపోవడం వల్ల ఏమాత్రం భయం లేకుండా మళ్లీ మళ్లీ రేషన్ బియ్యం యదేచ్చగా. వక్రమార్గంలో విక్రయించేందుకు వెనుకాడటం లేదు. రేషన్ బియ్యం అక్రమంగా ఎగుమతి చేస్తే పీడీ యాక్ట్ కేసులు పెడతామని చెబుతున్న తీరు చూస్తుంటే కేవలం ప్రచార ఆర్భాటం తప్ప ఆచరణలో అమలు చేయటం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఎక్కువ బియ్యం మాఫియా నడుస్తున్న పల్నాడు జిల్లాలో ఎక్కడ పిడిఎఫ్ కేసులు పెట్టిన దాఖలాలు కనిపించటం లేదు. దీని వెనుక స్థానిక కూటమి నేతల హస్తం ఉన్నట్లు తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, పౌరసరఫరాల మంత్రి రేషన్ మాఫియాను కఠినంగా అణిచివేస్తామని చెబుతున్నా ఈ మాఫియా తీరు మాత్రం మారడం లేదు. రేషన్ దొంగలు రోజు రోజుకి పెట్రేగిపోతున్నారు తప్ప తమ వంకర బుద్ధిని మాత్రం వదిలి పెట్టడం లేదు. దీంతో అల్లాడి జిల్లాలో పౌరసరఫరాల పని తీరుపై తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. ఊళ్ళు ఊళ్ళు పాట పాడి మరి రేషన్ బియ్యం బొక్కేస్తున్నారు.. పీడీ యాక్ట్ పెట్టకపోతే ఈ మాఫియా మరింత బలపడి పౌరసరఫరాల వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తుందనటంలో ఎలాంటి సందేహం లేదు... గత వైసీపీ ప్రభుత్వంలో కన్నా ఇప్పుడు రేషన్ మాఫియా ఎక్కువగా సాగుతోందని చెబుతున్నారు.. దీన్ని అదుపు చేయకపోతే కూటమి ప్రభుత్వంపై అవినీతి మచ్చ పడుతుంది. ఇప్పటికే రేషన్ మాఫియా అణిచివేయటంలో వైసిపి, తెదేపా దొందూ,దొందే అనే విమర్శ ప్రజలనుంచి పెద్దగా వినవస్తోంది....

<u>పల్నాడు జిల్లా ప్రతినిధి, నేటి దినపత్రిక సూర్య</u>

ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా సరఫరా అయ్యే రేషన్ బియ్యం అక్రమంగా బ్లాక్ మార్కెట్‌కు తరలించబడుతూ, పేదలకు చేరవలసిన సబ్సిడీ ఆహార ధాన్యాలు నల్లబజారులో విక్రయించబడుతున్నాయి. ఈ రేషన్ మాఫియా కట్టడి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రత్యేకించి ప్రివెంటివ్ డిటెన్షన్ (పీడీ) యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అయితే స్థానికులు

మిగతా 3లో

## 11న ప్రపంచ జనాభా దినోత్సవంలో పాల్గొననున్న సీఎం



**గుంటూరు జిల్లా ఏటి దినపత్రిక సూర్య బ్యూరో** తుళ్ళూరు మండలం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం సమీపంలో ఈ నెల 11 వ తేదిన జరిగే "ప్రపంచ జనాభా దినోత్సవం" కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారు. అందుకు సంబంధించి ఏర్పాట్లను గురువారం ఉదయం రాష్ట్ర ఫైనాన్స్ ప్లానింగ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ పీయూష్ కుమార్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, ప్లానింగ్ డిపార్ట్మెంట్ జాయింట్ సెక్రెటరీ అనంత శంకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమానికి సంబంధించి సభా స్థలి ఏర్పాట్లు, , వాహనాల పార్కింగ్, సీటింగ్, త్రాగునీరు, పారిశుద్ధ్య పనులు నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు అందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యుల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు

మిగతా 3లో

# విద్యే విజయానికి గురువు

- విద్యార్థులు, టీచర్లు, తల్లిదండ్రులను ఒకేచోటకు చేర్చడం గొప్ప విషయం
- నారా లోకేష్ కృషితో యువతకు బంగారు భవిత
- అంజుమన్ పాఠశాలో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** "మెగా టీచర్స్, పేరెంట్స్ మీట్" మన పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే ఒక గొప్ప గురువు, ఆ విద్యే విజయానికి గురువు అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అంజుమన్ పాఠశాలతోపాటు ఇతర స్కూళ్లలో గురువారం మెగా టీచర్స్, పేరెంట్స్ మీట్ నిర్వహించారు. కార్యక్రమాలకు ఎమ్మెల్యే నసీర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు కమ్యూనికేషన్ స్కిల్స్ లో నైపుణ్యం సాధించేలా మార్చాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా మేగా టీచర్స్, పేరెంట్స్ మీట్ ఏర్పాటు చేయించిన విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ తీసుకున్న ఈ కార్యక్రమందేశాన్నే ఆకర్షించిందని తెలిపారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులకు ఎదురయ్యే సవాళ్లను ఎలా అధిగమించాలి ? గొప్ప

మిగతా 3లో



# తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం



**పెదకూరపాడు మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన పెదకూరపాడు గ్రామంలోని మండల పరిషత్ మోడల్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన విద్యార్థుల తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అర్తిమల్ల రమేష్ సతీమణి మాజీ సర్పంచ్ అర్తిమల్ల నలిని జ్ఞాపకార్థం సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు భోజనం ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరు బ్రహ్మయ్య, అంద్ర ప్రసాదు బెల్లంకొండ రాంగోపాలరావు, గల్లా బాబురావు,వడ్లమూడి అప్పారావు, షేక్ ముంతాజ్, షేక్ అజ్మల్ల, షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ దిలీప్,కంచర్ల సుధాకర్, కంచర్ల మార్కు,కంచర్ల పెద్దోడు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ ఎన్ కళాశాలలో ఘనంగా జరిగిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ సుబ్బరాయ & నారాయణ కళాశాల ఆడిటోరియంలో గవర్నమెంట్ వారి ఆదేశాలకు అనుగుణంగా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 ను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంఎస్ సుధీర్ ఒక ప్రకటనలో తెలియచేశారు కార్యక్రమంలో కళాశాల కమిటీ అధ్యక్షులు కపలవాయి విజయ కుమార్ సెక్రటరీ %ద% కరస్పాండెంట్ మరియు నరసరావుపేట మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా కళాశాల కమిటీ జాయింట్ సెక్రటరీ ఉటుకూరి వెంకట అప్పారావు కమిటీ సభ్యులు కూనిశెట్టి లక్ష్మయ్య వక్కలగడ్డ కోటేశ్వర రావు బత్తుల వెంకట మురళీధర రావు తాడేపల్లి వెంకట భావన్నారాయణ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. పి. శ్రీనివాస సాయి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కపలవాయి విజయ కుమార్ మాట్లాడుతూ మా కళాశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కాదు, వారికి వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు, సమాజపట్ల బాధ్యతగల పౌరులుగా మారేందుకు అవసరమైన వాతావరణాన్ని అందిస్తోందనీ, తల్లిదండ్రుల అభిప్రాయాలు, సూచనలు మా విద్యా విదానాన్ని మెరుగుపరచడంలో ఎంతో




సహాయపడతాయిని అన్నారు నాగసరపు సుబ్బరాయ గుప్తా మాట్లాడుతూ విద్యార్థి జీవితం చాలా విలువైనదనీ, మీరు మిగిలిన విద్యార్థులకి సహాయం చేసి ముందుకు సాగాలనీ, మీరు అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకుని, మంచి నేర్చుకుని, సంతోషకరమైన జీవితం గడపాలని కోరుకుంటున్నాని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల హెూలీస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు ఇవ్వడం, మొక్కలు నాటడం, తల్లికి వందనం (పాద సేవ) చేయడం, పూర్వ విద్యార్థుల స్పందన, పేరెంట్స్ రిమార్క్స్



లను చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలకు కళాశాల కమిటీ వారు అనేక బహుమతులు అందచేసిన అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. విద్యార్థుల కోలాహలం నడుమ కార్యక్రమం జయప్రదంగా నిర్వాహించబడింది. ఈ కార్యక్రమం జయప్రదం కావడానికి డా. పి శ్రీనివాసరావు శ్రీహరి డా రమేష్ అనిల్ కుమార్, డా. ఎస్.కె జమరుద్దీన్ మోహన రావు వేణు గోపాల్ తమ తోడ్పాటు అందించారు.

# విద్యా ప్రగతికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయం

**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్:** విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకొచ్చి విద్య ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి అభినందనీయమని కార్డ్స్ సంస్థ డైరెక్టర్ డా. ఎం స్వర్ణ లత దేవి అన్నారు. క్రిస్టియన్ ఉమెన్స్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన తల్లుల ఆత్మీయ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంతి అధ్యక్షత వహించారు. కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ టి. అమర్ నాథ్ మాట్లాడుతూ తల్లికి వందనం ద్వారా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం ద్వారా పేద వర్గాలు విద్యాపరంగా అభివృద్ధి చెందుతారని, దేశంలోనేఇది గొప్ప పథకమని ఆయనఅన్నారు. కళాశాలలో ఈగల్ క్లబ్ స్థాపించి విద్యార్థులలో మాదక ద్రవ్యాలు, బాల్య వివాహాలు నిషేధానికి కృషి చేస్తున్నారని, దేశంలో మొట్టమొదటగా ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మెంటల్ ఎబిలిటీ పై ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులలో మానసిక అభివృద్ధి కృషికి నాంది పలికారనికళా శాల ప్రిన్సిపల్ డి ప్రశాంతి అన్నారు. కార్య



క్రమంలో కళాశాల కరస్పాండెంట్ సత్యవాణి మాట్లాడుతూ తల్లికి వందనం పథకం విద్యాభివృద్ధికి సోపానమని అన్నారు. కార్య క్రమంలో రేడియో రంజన్ డిప్యూటీ డైరెక్టర్ ఆర్ అనిత, అధ్యాపకులుదీనమ్మ జి రవి, సరోజినీ జ్యోతి, విద్యార్థులు తల్లి దండ్రులు పాల్గొన్నారు. తల్లులకు చైన్ రింగ్ టాగ్ ఫోర్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. విద్యార్థులకు కేరెర్ డవలప్ సర్టిఫికెట్స్అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన కోలాటం తల్లులను ఆకట్టుకుంది.

# వివిఐటి విశ్వవిద్యాలయంతో పర్డ్యూ యూనివర్శిటీ" ఎపిక్స్ కార్యక్రమం

**పెదకాకాని మేజర్ న్యూస్:** అమెరికాకు చెందిన ప్రతిష్టాత్మక పర్డ్యూ యూనివర్శిటీ నందు ప్రారంభించిన " ఎపిక్స్" కార్యక్రమాన్ని వివిఐటి విశ్వవిద్యాలయం నందు నిర్వహించారు. ఎపిక్స్ కార్యక్రమంలో భాగంగా పర్డ్యూ యూనివర్శిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ డా? విలియమ్ వోక్స్ వివిఐటి విశ్వవిద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులు మరియు ఆధ్యాపకులతో ఇంటరాక్షన్ నిర్వహించారు. ఈ సంధర్భంగా కమ్యూనిటీ సర్వీసెస్ ప్రోగ్రామ్ లో భాగంగా వివిఐటి విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్ట్ లను విద్యార్థులు వివరించారు. ఇంజనీరింగ్ విదార్థుల ప్రతిభను ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిటీలలో మంచికోసం వినియోగించేలా ఈ కార్యక్రమం రూపొందించబడినదని తెలిపారు. అనంతరం ప్రొఫెసర్ డా. విలియమ్ వోక్స్ మాట్లడుతూ సాంకేతిక వినియోగం ద్వారా ప్రపంచ సవాళ్లు అధిగమించేలా విద్యార్థులలో నైపుణ్యా లను పెంపొందించడం ఈ కార్యక్రమం యొక్కముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమానికి దేశ వ్యాప్తంగా 10 విద్యాలయాలు ఎంపిక కాగా వివిఐటి విశ్వవిద్యాలయం ఒకటి కావడం విశేషం అని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా వివిఐటి విద్యార్థులు, పర్డ్యూ



యూనివర్శిటీ విద్యార్థులు కలసి పర్యావరణం, మానవ సేవలు . విద్యా సంభందిత అంశాల సమస్యల పరిష్కారానికి డిజైన్ థింకింగ్ ద్వారా పరిష్కారాలను రూపొందిస్తారని తెలిపారు. విద్యార్థులలో సేవాగుణం, మంచిని పెంచే " ఎపిక్స్" కార్యక్రమం లో భాగమైన విలియమ్ వోక్సు వివిఐటి చాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చాన్సలర్ ప్రొ. కొడాలి రాంబాబు, వివిఐటి ప్రిన్సిపల్ డా. వై. మల్లికార్జున రెడ్డి. అకడమిక్ డీన్ డా. కె. గిరిబాబు, సిపిస్పీ సంధానకర్త డా. ఐ.ఎల్.జె భక్తసింగ్ అధ్యాపకులు పాల్గొన్నారు

# రంగులతో కాదు ర్యాంకులతో సత్తా చాటుతున్న ప్రభుత్వ పాఠశాలలు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని లూథర్‌గిరి కాలనీలో ప్రభుత్వ మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్ సమావేశంలో పాల్గొన్న టిడిపి నేతలు కొర్రపాటి సురేష్, పొన్నూరు ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి ఆత్మకూరి వెంకటేశ్వర్లు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనందరావు గారి ఆధ్వర్యంలో తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు పాఠశాల అభివృద్ధికి మరియు భోధనా పద్ధతులు విద్యార్థుల సమస్యలపై చర్చించారు. శిధిలావస్థలో ఒక బ్లాక్ ప్రమాదకరంగా ఉందని తెలియడంతో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ గారి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కొర్రపాటి సురేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రంగులు వేస్తే నేడు కూటమి ప్రభుత్వం ర్యాంకులతో విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది అని అన్నారు.

సమయం,ఆటవిడుపులతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఒత్తిడి లేని నాణ్యమైన విద్యను అధునాతన భోధనా పద్ధతులలో అందించడం జరుగుతుందని పిల్లలు మానసికంగా ఉల్లాసంగా చదువుపై ఆసక్తి చూపగలుగుతారని తెలిపారు. ఆత్మకూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తల్లికి వందనం ద్వారా అందరి పిల్లలకు 15 వేల రూపాయలు అందించడం జరుగిందని తెలిపారు విద్యావ్యవస్థ బలోపేతానికి కూటమి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని పిల్లలను బడికి పంపి మంచి విద్యావేత్తలుగా తీర్చిదిద్దాలని తెలిపారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు అందించే భోజనాన్ని తల్లిదండ్రులతో కలిసి పరీక్షించారు. పాఠశాల విధ్యార్థుల కొరకు స్పోర్ట్స్ సామాగ్రి అందజేస్తామని తెలిపారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు

**పెదకాకాని మేజర్ న్యూస్ :** గురువారం రోజున పవిత్ర గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన పెదకాకానిలో శివాలయం రోడ్ లో సినిమా హాల్ సెంటర్ వద్ద ఉన్న సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి పవిత్ర మహెూత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబాకు విశేష పూజా కార్యక్ర మాలు జరిగాయి. భక్తులకు వేదపారాయణలు, ఆశీర్వచ నాలు అందించారు., భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ మహెూత్సవాల సందర్భంగా దేవాలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. గురుపౌర్ణమి సందర్భంగా గురువులకు, ఆధ్యాత్మిక మార్గదర్శకులకు భక్తులు తమ కృతజ్ఞతలు తెలుపుతూ పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన శ్రీ మహాదేవ హిందూ ధర్మ పరిరక్షణ సేవాసమితి సభ్యులైన పీవీకే నాయుడు కూరగాయల మార్కెట్ కమిటీ చైర్మన్ వీర శెట్టి లక్ష్మీనారాయణ గురువారమే గురుపౌర్ణమి రావడం శుభసంకేతం అన్నారు. ఈ పవిత్రదినాన సాయిబాబా ఆశీస్సులు తీసుకున్న ప్రతి ఒక్కరికి ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సంతానం చదువుల్లో రాణించాలని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు. రాష్ట్రం, దేశం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని, సమయానికి వర్షాలు కురిసి రైతులకు మంచి పంటలు, ఆదాయం కలగాలని ఆకాంక్షించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించి న అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రశంసించారు. పెదకాకాని ప్రాంతం సాంస్కృతికంగా, ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నా రు. గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు సాయిబాబా దర్శనం కోసం ఉదయం నుంచే క్యూలైన్లలో నిలబడ్డారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మన్నవ నాగేశ్వరరావు గరికిపాటి రమేష్ బోయపాటి రామ్మోహన్ మనవ మెహర్ మణికంఠ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛ రథంను ప్రారంభించిన జడ్పీ చైర్మన్ క్రిస్టినా ఎమ్మెల్యే రామాంజనేయులు

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:**
గుంటూరు రూరల్ మండలం లాల్పురం గ్రామం లో జడ్పీ చైర్ పర్సన్ కత్తెర హేని క్రిస్టినా, స్థానిక శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మన ఇంట్లో వస్తున్న వ్యర్థాల వల్లన మనకు ఆరోగ్య సమస్యలు రాకుండా ప్రతిరోజు క్లాప్ మిత్ర ద్వారా తడి పొడి చెత్తను విడివిడిగా సేకరిస్తారు. అదే రీతిలో ప్రతిరోజు మన ఇంట్లో వచ్చే పొడి చెత్త ఇతర పాత వస్తువు నుండి ప్రజలకు ఆదాయం సమకూరేలాగా గ్రామ పంచాయతీలో ఒక వినూత్న కార్యక్రమం ప్రభుత్వం చేపట్టింది. మన ఇళ్లలో దొరికే ప్లాస్టిక్ బాటిళ్లు, ప్లాస్టిక్ కవర్లు, పాల ప్యాకెట్ కవర్లు, ప్యాకింగ్ కవర్లు, గాజు సీసాలు, న్యూస్ పేపర్లు, పుస్తకాలు, అట్టలు, నూనె డబ్బాలు, కంప్యూటర్లు, కీబోర్డులు, సీడీలు వంటి ఎలక్ట్రిక్ వ్యర్థములను మన గ్రామానికి వచ్చే స్వచ్ఛ రథం కు అందజేసి అందుకు సమానమైన నిత్యవసర సరుకులు ప్రతిఫలంగా పొందాలని జడ్పీ చైర్మన్ క్రిస్టినా ఎమ్మెల్యే రామాంజనేయులు తెలిపారు. ప్రజలందరూ స్వచ్ఛ రథం కార్యక్రమానికి సంపూర్ణ సహకారం అందజేసి చెత్త నుండి సంపద పొంది మన గ్రామ పరిశుభ్రతను కాపాడుకుందాం అని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ జ్యోతి బసు పాల్గొన్నారు.



# రేషన్ దొంగలపై పిడి యాక్ట్ నమోదు ఎక్కడ..!

**మొదటిపేజి తరువాయి**

మరియు విశ్లేషకులు ఈ ప్రకటనలు కేవలం ప్రచారానికి మాత్రమే పరిమితమైనవని, ఆచరణలో గణనీయమైన చర్యలు లేవని ఆరోపిస్తున్నారు.




**పీడీ యాక్ట్ అంటే**

ఆంధ్రప్రదేశ్ ప్రివెంషన్ ఆఫ్ డేంజరస్ యాక్టివిటీస్ ఆఫ్ బూట్‌లెగర్స్, డకోయిట్స్, డ్రగ్ ఆఫెండర్స్, గూండాస్, ఇమ్మోరల్ ట్రాఫిక్ ఆఫెండర్స్ అండ్ ల్యాండ్ గ్రాబర్స్ యాక్ట్, 1986 (పీడీ యాక్ట్) అనేది రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అక్రమ కార్యకలాపాలను నిరోధించడానికి రూపొందిన కఠిన చట్టం. ఈ చట్టం కింద జిల్లా మేజిస్ట్రేట్ లేదా పోలీసు కమిషనర్ నిర్బంధ ఉత్తర్వులు జారీ చేయవచ్చు, దీని ద్వారా నేరస్థులను ఒక సంవత్సరం వరకు జైలులో ఉంచవచ్చు. రేషన్ మాఫియా వంటి అక్రమ రవాణాదారులపై ఈ చట్టాన్ని వినియోగించవచ్చు.

**రేషన్ మాఫియాపై చర్యలు**

సివిల్ సప్లైస్ మంత్రి నడెండ్ల మనోహర్ ప్రకారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో (జూన్ 2024 నుంచి డిసెంబర్ 2024 వరకు) 60,000 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. ఈ కాలంలో 1,066 కేసులు నమోదై, 729 మందిని అరెస్టు చేశారు, 102 వాహనాలను స్వాధీనం చేశారు. 2025 జూన్ నాటికి, స్వాధీనం చేసిన బియ్యం 73,000 టన్నులకు చేరిందని అంచనా ఉంది. ఇది వైఎస్ఆర్‌సీపీ హయాంలో స్వాధీనం చేసిన 76,854 టన్నులతో పోలిస్తే గణనీయమైన పురోగతిని సూచిస్తుంది.అయితే పీడీ యాక్ట్ కింద నమోదైన కేసుల సంఖ్య చాలా తక్కువగా ఉంది. 2024 జూన్ నుంచి 2025 మార్చి వరకు, రాష్ట్రవ్యాప్తంగా 30 మందిపై పీడీ యాక్ట్ కేసులు నమోదైనట్లు సమాచారం. వీటిలో విశాఖపట్నంలో 15, ఈస్ట్ గోదావరిలో 3, పల్నాడులో 2, విజయనగరం, కడపలో ఒక్కో కేసు నమోదైంది. ఈ కేసులలో రేషన్ మాఫియాకు సంబంధించినవి ఎక్కువ శాతం లేవని చెప్పాలి. ఉమ్మడి గుంటూరు జిల్లా రేషన్ బియ్యం అక్రమ రవాణాలో ఒక ప్రధాన కేంద్రంగా ఉంది. గత వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో రేషన్ మాఫియా యథేచ్ఛగా చెలరేగినట్లు నివేదికలు ఉన్నాయి. గుంటూరు శ్రీనగర్ కాలనీ, పాత గుంటూరు, పొన్నూరు కేంద్రాలుగా ఇద్దరు వ్యాపారులు జిల్లా నలుమూలల నుంచి బియ్యం సేకరించి కాకినాడ పోర్టుకు తరలించేవారని, రేపల్లె వద్ద పెనుమూడి వారధి ద్వారా లారీలు నిత్యం సరఫరా చేసేవని తెలిసింది. గత నెల రోజులలో (జూన్ 2025), ఉమ్మడి గుంటూరు జిల్లాలో అనేక రేషన్ బియ్యం అక్రమ రవాణా కేసులు నమోదైనప్పటికీ, వీటిలో పీడీ యాక్ట్ కింద ఒక్క కేసు కూడా నమోదు కాలేదని సమాచారం .పల్నాడు జిల్లాలో 2024 జూన్ నుంచి 2025 మార్చి వరకు, రేషన్ మాఫియాతో సహా వివిధ నేరస్థులపై రెండు పీడీ యాక్ట్ కేసులు నమోదయ్యాయి. అయితే ఈ కేసులు నేరుగా రేషన్ బియ్యం అక్రమ రవాణాకు సంబంధించినవని ఒకటి కూడా లేదు.

**రాజకీయ నాయకుల పాత్ర పై ఆరోపణలు**

స్థానికుల్లో వ్యాప్తిగా ఉన్న అభిప్రాయం ప్రకారం, రేషన్ మాఫియా వెనుక ప్రజాప్రతినిధులు, ముఖ్యంగా స్థానిక ఎమ్మెల్యేలు తమ అనుచరుల ద్వారా ఈ దందాను నిర్వహిస్తున్నారు అని ఉంది. రేషన్ డీలర్లను చెప్పుచేతల్లో పెట్టుకుని, ఈ అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. గత వైఎస్ఆర్‌సీపీ హయాంలో అధికార యంత్రాంగం ఈ అక్రమాలను కళ్లముందే కళ్లప్పగించిందని, కొన్ని జిల్లాల్లో అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లోనే వేల టన్నుల రేషన్ బియ్యం గోదాముల నుంచి తరలించబడిందని తెలిపింది గతంలో ప్రతిపక్షంలో ఉన్న టిడిపి విమర్శలు చేసింది. విశ్లేషకులు ఈ ఆరోపణలను ధృవీకరిస్తూ%ఎ%ప్రభుత్వం పీడీ యాక్ట్‌ను ఉపయోగించి రేషన్ మాఫియాను అడ్డుకుంటామని చెప్పడం కేవలం ప్రజలను మభ్యపెట్టేందుకేనని, నిజమైన చిత్తశుద్ధి లేకపోవడంతో రాజకీయ నాయకులు తమపై తామే కేసులు పెట్టుకునేలా చట్టాలు అమలు చేయరని వాదిస్తున్నారు. ఈ పరిస్థితిలో “దొంగే దొంగా అని అరిచినట్లు” ఉందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోజూ రాష్ట్రంలో ఏదో ఒక పట్టణంలో రేషన్ బియ్యం బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న లారీలను అధికారులు పట్టుకుంటున్నప్పటికీ, పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాలు అమలు కాకపోవడం ఈ సందేహాలను మరింత బలపరుస్తోంది.

**ప్రచారం కంటే ఆచరణ లోపం..** కూటమి ప్రభుత్వం రేషన్ మాఫియాపై చర్యలు తీసుకుంటున్నట్లు గణాంకాలు చూపినప్పటికీ, పీడీ యాక్ట్ అమలు అత్యంత పరిమితంగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 30 కేసులు, ఉమ్మడి గుంటూరు జిల్లాలో (పల్నాడులో) రెండు కేసులు మాత్రమే నమోదయ్యాయి. అవి కూడా రేషన్ కి సంబంధించిన అధికారులు స్పష్టం చేయలేదు. గత నెలలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో అనేక కేసులు నమోదైనప్పటికీ, వీటిలో పీడీ యాక్ట్ కేసులు లేకపోవడం ప్రభుత్వ చిత్తశుద్ధిపై సందేహాలను రేకెత్తిస్తోంది.సివిల్ సప్లైస్ శాఖ క్యూఆర్ కోడ్‌లతో కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) వంటి సంస్కరణలను పరిశీలిస్తోంది. అయితే రేషన్ బియ్యం నాణ్యత సమస్యలు, లబ్ధిదారులు బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌లో విక్రయించే పరిస్థితులు కొనసాగుతున్నాయని సివిల్ సొసైటీ సమూహాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కూటమి ప్రభుత్వం రేషన్ మాఫియాపై చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించినప్పటికీ, పీడీ యాక్ట్ అమలు అత్యంత పరిమితంగా ఉంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో గత నెలలో అనేక కేసులు నమోదైనప్పటికీ, పీడీ యాక్ట్ కేసులు లేకపోవడం, స్థానిక ప్రజాప్రతినిధులపై ఆరోపణలు ప్రభుత్వ చిత్తశుద్ధిపై సందేహాలను రేకెత్తిస్తున్నాయి. రాజకీయ జోక్యం లేని స్వతంత్ర విచారణ, టెక్నాలజీ ఆధారిత పర్యవేక్షణ, నాణ్యమైన బియ్యం సరఫరా వంటి చర్యలు అమలు చేస్తేనే పీడీఎస్ వ్యవస్థలో పారదర్శకత, సమర్థత సాధ్యమవుతాయి. ప్రచారం కంటే ఆచరణపై దృష్టి సారించడం ద్వారా ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని పొందగలదు.

## విద్యే విజయానికి గురువు

**మొదటిపేజి తరువాయి**

సాధకులుగా ఎలా తయారవ్వాలి ? అనే అంశాలపై మదింపు చేయడమే మెగా టీచర్స్, పేరెంట్స్ మీట్ లక్ష్యమని తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో విద్యార్థులకు ఎలాంటి సాయం అవసరమైనా తాను 24 గంటలు అందుబాటులో ఉండి సేవలందిస్తామని హామీ ఇచ్చారు. విద్య ద్వారానే జీవితాలు మారతాయని స్పష్టం చేశారు.

**అంజుమన్ పాఠశాల చరిత్రలో తొలిసారి మధ్యాహ్న భోజన పథకం**

అంజుమన్ ఏ ఇస్లామియా పాఠశాల చరిత్రలో ఎన్నడూలేని విధంగా మధ్యాహ్న పథకం అమలుకు ఎమ్మెల్యే నసీర్ తీవ్రంగా కృషి చేశారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ద్వారా నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు ప్రభుత్వ పెద్దల వద్దకు సమస్యను తీసుకెళ్లి సాధించారు. ఈ క్రమంలో మెగా టీచర్స్, పేరెంట్స్ మీట్ సందర్భంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అంజుమన్ ఏ ఇస్లామియా పాఠశాలలో ప్రారంభించారు. ఈ పాఠశాలలో ఈ పాఠశాలలో మొత్తం 8 వందల మంది విద్యార్థులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ అంజుమన్ ఏ ఇస్లామియా పాఠశాలలో పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు రాధాకృష్ణన్ విద్యార్థి కిట్లను అందజేశారు. ఈ కిట్ల ద్వారా రూ.2500 విలువ చేసే విద్యా సంబంధిత సామగ్రి అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి, టిడిపి రాష్ట్ర నాయకులు చిట్టా బత్తిని చిట్టిబాబు, కార్పొరేటర్లు ఎల్లవుల అశోక్, షేక్ మీరావలి, ఇర్రి ధనలక్ష్మి, అన్వర్, జాబి, బెళ్ళ వెంకటేశ్వర్లు, పిచ్చి రెడ్డి, జాగర్లమూడి శ్రీనివాస్, ముప్వ శైలజ, మేకల రవీంద్రబాబు, ఏడుకొండలు, కన్నెబోయిన సాయి, వెంకట రమణ, బట్ట రాజా, అల్లం బాజీ, షేక్ రియాజ్, ఇర్రి సాయి కందుకూరి వెంకట్, హేమంత్, షౌఖత్, జహీద్, సైదా పాల్గొన్నారు.

## 11న ప్రపంచ జనాభా దినోత్సవంలో పాల్గొననున్న సీఎం

**మొదటిపేజి తరువాయి**

సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ పరిశీలనా కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ రవికుమార్, అడిషనల్ ఎస్పీ రమణ, ఆర్ డి ఓ శ్రీనివాసరావు, జెడ్ పీ సీఈఓ జ్యోతి బస్, డ్వామా పీడీ శంకర్, డిపిఓ నాగ సాయికుమార్, సీఆర్డిఏ ఈ ఈ శ్రీనివాస రావు, డి ఎస్ డబ్ల్యూ ఆర్ ఐ సురేష్ , తుళ్లూరు , గుంటూరు తూర్పు తహశీలార్లు సుజాత, వెంకటేశ్వర్లు అధికారులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణం పై విజిల్స్ మెరుపు దాడులు

### రేషన్ దుకాణం సీజ్

**పెదనందిపాడు, మేజర్ న్యూస్:** రేషన్ మాఫియా జరుగుతున్నా అక్రమాలపై విజిలెన్స్ అధికారులు కోరాడ జూలిపిస్తున్నారు. గురువారం ఉదయం మండల పరిధిలోని కొప్పర్రు గ్రామంలో ఒకటో నెంబర్ రేషన్ దుకాణం పై విజిలెన్స్ అధికారులు మెరుపు దాడి చేశారు, ఈ సందర్భంగా సివిల్ సప్లై డెప్యూటీ తహసీల్దార్ శివశంకర్ మాట్లాడుతూ గ్రామం లోని రేషన్ దుకాణంలో స్టాక్ ను పరిశీలించగా 1800 కేజీల రేషన్ బియ్యం అధికంగా ఉన్నట్లు గుర్తించామని, అవక తవక లకు పాల్పడినట్లు గుర్తించామని, రేషన్ డీలర్ పై 6 ఏ కేసు నమోదు చేసి, , స్టాకును మరొక డీలర్ కు అప్పగించిన్నట్లు అయన చెప్పారు. , ఈ దాడుల్లో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు కొమ్మలపాటి చంద్రశేఖర్, రెవిన్యూ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**రేషన్ దుకాణం సీజ్**

**పెదనందిపాడు:** ప్రజలకు సక్రమంగా రేషన్ సరఫరా చేయకపోతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రతిపాడు సివిల్ సప్లై డెప్యూటీ తహసీల్దార్ శివశంకర్ అన్నారు. గురువారం ఉదయం మండల పరిధిలోని కొప్పర్రు గ్రామంలో ఒకటో నెంబర్ రేషన్ దుకాణం పై విజిలెన్స్ అధికారులు మెరుపు దాడి చేశారు, ఈ సందర్భంగా సివిల్ సప్లై డెప్యూటీ తహసీల్దార్ శివశంకర్ మాట్లాడుతూ గ్రామం లోని రేషన్ దుకాణంలో స్టాక్ ను పరిశీలించగా 1800 కేజీల రేషన్ బియ్యం అధికంగా ఉన్నట్లు గుర్తించామని, అవక తవక లకు పాల్పడినట్లు గుర్తించామని, రేషన్ డీలర్ పై 6 ఏ కేసు నమోదు చేసి, , స్టాకును మరొక డీలర్ కు అప్పగించిన్నట్లు అయన చెప్పారు. , ఈ దాడుల్లో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు కొమ్మలపాటి చంద్రశేఖర్, రెవిన్యూ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యోగా గురువుకు ఘనంగా సన్మానం

**గుంటూరు మేజర్ న్యూస్ :** గురు పౌర్ణమి పురస్కరించుకొని యోగ గురువు రెడ్డి సాంబశివరావు సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ పులి శ్రీనివాసరావు పాల్గొని ఆయన మాట్లాడుతూ యోగ ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని ఆయన పిలుపునిచ్చారు ప్రస్తుత బోటీ ప్రపంచాన్ని ప్రజలు పరిగెత్తి జీవన విధానం చిన్న వయసులోనే అనేక రోగాలు తెచ్చుకుంటున్నారు కావున ప్రతి ఒక్కరు యోగ సాధన ద్వారా ఆరోగ్యం గా ఉండాలని పిలుపునిచ్చారు మరో ముఖ్య అతిథి లలిత హాస్పిటల్ అధినేత డాక్టర్ రాఘవ శర్మ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాల్లోనే యోగ ఉందని ఈ విషయాన్ని ప్రపంచ దేశాలు గుర్తించాలని ఆయన తెలిపారు యోగ ప్రతి ఒక్కరు సాధన చేస్తేఆరోగ్యాన్ని సిద్ధిస్తుందన్న కోవిడ్ తర్వాత చిన్న వయసు వారికే అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయనింటికి యోగాన్ని చెప్పి పెట్టొచ్చని తెలిపారు అనంతరం యోగాచార్యులు రెడ్డి సాంబశివరావుకి సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యోగా శిష్యులు ప పాల్గొన్నారు




## కన్నెగంటి హనుమంతు స్మారక స్తూపాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాలి

### మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డికి వినతి పత్రం అందజేత



**గుంటూరు, మేజర్ న్యూస్ :** పుల్లరి ఉద్యమ నేత, పల్నాడుకు గర్వమైన విప్లవయోధుడు కనెగంటి హనుమంతు స్మారక స్థూపాన్ని అమరావతి రాజధానిలో ఏర్పాటు చేయాలనీ గుంటూరు జిల్లా తెలగ అభ్యుదయ సంఘం. గురువారం మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డికి. వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అల్లూరి సీతారామరాజు, పొట్టి శ్రీరాములు స్మారక స్థూపాల ఏర్పాటుకు ముందుకొస్తున్న నేపథ్యంలో, పల్నాడు ప్రాంత త్యాగోద్యమానికి న్యాయం జరగాలనే అభిప్రాయంతో. కన్న గంటి హనుమంతు స్మారక స్తూపాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు గోగిసెట్టి నరసింహారావు, తెలగ అభ్యుదయ సంఘం నాయకులు బాలిశెట్టి విజయ్‌కుమార్, కృష్ణ, సత్యనారాయణ, ఇమ్మడబాటినీ నరసింహారావు, రుద్రాల రవి, కిరణ్, సతీష్, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు
# పంపిణీ చేస్తున్న కొమ్మారెడ్డి కిరణ్



**తాడేపల్లి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెగా పి టి యం కార్యక్రమం
ఎం.టి.ఎం.సి పరిధిలోని గుండిమెడలో ప్రాథమిక పాఠశాలలో గురువారం జరిగింది.
ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న 50 మంది విద్యార్థినీ విద్యార్థులకు టిడిపి
తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్,నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ
సందర్భంగా కొమ్మారెడ్డి కిరణ్ మాట్లాడుతూ రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్
ఎంతో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఈ కార్యక్రమంలో తాము భాగస్వామ్యం అయి
నందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. విద్యా శాఖను పటిష్టపరచి, విద్యార్థులకు
మంచి విద్యను అందించాలని లక్ష్యంతో మంత్రి నారా లోకేష్ పని చేస్తున్నారని
అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు చిగురుపాటి సుబ్బారావు, ప్రధాన
కార్యదర్శి నామతోటి రాంబాబు,అనుమోలు వీరాంజనేయ ప్రసాద్, కాసరనేని
అంకినీడు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మాధవి, శివ నాగేశ్వరరావు, గ్రామస్తులు
తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సామాజిక బాధ్యత పెంపొందించాలి : మంత్రి నాదెండ్ల మనోహర్







**తెనాలి, మేజర్ న్యూస్ :** విద్యార్థులకు విద్యతో పాటు సామాజిక బాధ్యత పెంపొందించే
విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.
స్థానిక రావి సాంబయ్య మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గురువారం
తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని విద్యాశాఖ ఆధ్వర్యంలో
నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ ముఖ్యఅతిథిగా
పాల్గొని మాట్లాడుతూ చదువుతోపాటు సామాజిక బాధ్యతను కూడా పెంపొందించుకునే
విధంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలకు
ప్రాధాన్యత కల్పించిందన్నారు. తెనాలి నియోజకవర్గంలోని పాఠశాలల ద్వారా
విద్యార్థులకు మెరుగైన విద్యు తో పాటు, సామాజికపరమైన అంశాలపై కూడా అవగాహన
పెంచడమే కార్యక్రమ లక్ష్యం అన్నారు. చదువుకునే వయసులో చెడు అలవాట్ల జోలికి
పోకుండా మంచి వాతావరణం పాఠశాలల ప్రాంగణంలో పరిసరాల్లో ఉండాల్సిన
అవసరాన్ని వివరించారు. ప్రధానంగా తెనాలిలో మాదక ద్రవ్యాలను మట్టుపెట్టే
కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి
మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో నిర్వహించే మెగా టీచర్స్ పేరెంట్స్ సమావేశాల
ప్రాధాన్యతను వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 44 వేల పాఠశాలల్లో పేరెంట్స్ టీచర్స్
సమావేశాలకు ప్రభుత్వ ఇచ్చిన ప్రాధాన్యతను వివరించారు. మాజీ మంత్రి నన్నపనేని
రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు మెరుగైన
విద్యా సేవలు చేరువచేసే లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు సత్ఫలితాలను
ఇవ్వాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. ప్రతి
విద్యార్థి నాటిన మొక్కను మూడు సంవత్సరాల వరకు పరిరక్షించాల్సిన అవసరాన్ని
వివరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అధికారులు ప్రజాప్రతినిధులు సహపంక్తి
భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సంజనాసింహ, మున్సిపల్ కమిషనర్
లక్ష్మీపతి, డీఎస్పీ బి జనార్దన్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ టి రాధిక, ఎంఈఓలు మేకల
లక్ష్మీనారాయణ, జయంత్ బాబు, తహశీల్దార్ కె వి గోపాలకృష్ణ, విద్యాశాఖ అధికారులు,
ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబా మందిరాల్లో చీఫ్ విప్ జీవీ పూజలు





**వినుకొండ మేజర్ న్యూస్ :** గురువారం రోజున పవిత్ర గురుపౌర్ణమి పర్వదినాన్ని
పురస్కరించుకుని వినుకొండ పట్టణం సాయిబాబా మందిరాల్లో మహోత్సవాలు అత్యంత
వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోసుబొమ్మ సెంటర్, నరసరావుపేట
రోడ్డులోని ఆలయాల్లో విశేష పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్
విప్, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఈ సందర్భం గా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.
ఆలయ అర్చకులు ఆయనకు వేదపారాయణలు, ఆశీర్వచ నాలు అందించారు., భక్తులకు
తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ మహోత్సవాల సందర్భంగా దేవాలయ ప్రాంగణం
భక్తులతో కిటకిటలాడింది. గురుపౌర్ణమి సందర్భంగా గురువులకు, ఆధ్యాత్మిక
మార్గదర్శకులకు భక్తులు తమ కృతజ్ఞతలు తెలుపుతూ పూజలు నిర్వహించారు.
అనంతరం మీడియాతో మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు "గురువారమే
గురుపౌర్ణమి రావడం శుభసంకేతం అన్నారు. ఈ పవిత్రదినాన సాయిబాబా ఆశీస్సులు
తీసుకున్న ప్రతి ఒక్కరికి ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సంతానం చదువుల్లో రాణించాలని
ప్రార్థిస్తున్నాను అని తెలిపారు. రాష్ట్రం, దేశం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని, సమయానికి
వర్షాలు కురిసి రైతులకు మంచి పంటలు, ఆదాయం కలగాలని ఆకాంక్షించారు. ఆలయ
కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించి న అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రశంసించారు.
వినుకొండ ప్రాంతం సాంస్కృతికంగా, ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందేందుకు ఇటువంటి
కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించు
కుని భక్తులు సాయిబాబా దర్శనం కోసం ఉదయం నుంచే క్యూలైన్లలో నిలబడ్డారు. ఈ
కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వచ్చేనెల 15 నుండి
# మహిళలకు ఉచిత బస్సు అమలు



**తెనాలి, మేజర్ న్యూస్ :** ఆగస్టు 15 నుండి రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ
సౌకర్యం కల్పించనున్నట్లు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. పట్టణం
లోని సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా12 ,13 వార్డుల్లో గురువారం
పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా
వార్డులో ప్రజలు పెన్షన్లు, ఉచిత గ్యాస్ ఇళ్లస్థలాలు ,తల్లికి వందనం వంటి పలు సమస్య
లను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆలపాటి రాజేంద్రప్రసాద్
మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి తొలి అడుగు
కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ప్రజలు పలు సమస్యలు తమ దృష్టి తీసుకువచ్చారని
వీటిని సత్వరం పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం దీపం పథకం కింద
గ్యాస్ కనెక్షన్ లు, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, ప్రైవేటు అవకాశాల
కోసం పరిశ్రమల స్థాపన కు కృషి చేస్తున్నట్టు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఏడాది
పాలనపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమం మహమ్మద్ కుద్దుస్,
వసంతం అశోక్, రావి కృష్ణమోహన్, సౌపాటి కిరణ్, రాం ప్రసాద్, రాంబాబు ,పలువురు
పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ
# సమస్యలు పరిష్కరించడంలో తీవ్రంగా విఫలం చెందాయి

▶ **పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు భాస్కర్, వినోద్**

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగా సమస్యలు పరిష్కార
చేయడంలో తీవ్రంగా విఫలం చెందాయని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం
(పిడిఎస్ యూ )రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె. భాస్కర్, ఎం. వినోద్ కుమార్ ప్రభుత్వాన్ని
డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు విద్యార్థులతో కలిసి
ధర్నా చేపట్టారు. ధర్నాని ఉద్దేశించి. భాస్కర్,వినోద్ కుమార్ లు మాట్లాడుతూ తాము
అధికారంలోకి వస్తే ఆంధ్ర రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి పేరిట పరుగులు పెట్టిస్తామని
చెప్పినా కూటమి ప్రభుత్వం నేడు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారన్నారు. అన్నివర్గాల
ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారన్నారని,విద్య రంగానికి ఇచ్చిన హామీలను తుంగలో
తొక్కారన్నారని,ప్రధానంగా ప్రాథమిక విద్యావ్యవస్థను ధ్వంసం చేస్తూ,, ప్రైవేటు కార్పొరేట్
విద్యాసంస్థలకు దాసోహం అవుతున్నారన్నారు. గత ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత
నిర్ణయాలను అమలు చేస్తూ తొమ్మిది రకాల విద్యా వ్యవస్థను అమలు చేస్తుందన్నారు. 84,
83,117 జీవో లను రద్దు చేయకుండా పాఠశాలల విలీన ప్రక్రియను, మూసివేతలను
నియంత్రించకపోగా రాష్ట్రవ్యాప్తంగా 9450 ఏకోపాధ్యాయ పాఠశాలలను
నడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా ఆయా ప్రాంతాల్లో డ్రా పౌట్స్ పెరిగే
ప్రమాదం ఉందన్నారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మానస మాట్లాడుతూ నారా
లోకేష్ యువగలం పాదయాత్రలో జీవో నెంబర్ 77ను రద్దుచేసి అర్హులైన వారందరికీ
స్కాలర్షిప్స్, రియంబర్స్మెంట్ ఇస్తానన్న హామీని మరిచారన్నారు. ప్రైవేట్ మెడికల్
కళాశాలలో సీట్లను 100% సీట్లను పేద విద్యార్థులకు ఇస్తానన్న లోకేష్ నేడు మాట తప్పి
జీవో నెంబర్ 107,108 ద్వారా 50%సీట్లను అమ్ముకునేందుకు వీలు కల్పించారన్నారు.
మరొక వైపున సంక్షేమ సంఘం కునారిల్లుతుందని, పెరిగిన ధరలు అనుగుణంగా




మెస్,కాస్మోటిక్ చార్జీలు పెంచకుండా విద్యార్థులకి పౌష్టికాహారం ఎలా అందుతుందని
డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకనుగొన్నంగా మెస్ ఛార్జీలు 3000 పెంచాలని డిమాండ్
చేశారు. ఆంధ్ర రాష్ట్రంలోనే ప్రఖ్యాతిగాంచిన ఆచార్య నాగార్జున యూనివర్సిటీకి
పూర్తిస్థాయిలో వైస్ ఛాన్సర్, ప్రొఫెసర్,అసిస్టెంట్ ప్రొఫెసర్ లేకపోవడం బాధాకరమని
వెంటనే వారిని పూర్తి స్థాయిలో నియమించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి
విద్యార్థుల సమస్యల పరిష్కారం చేయకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమం
చేస్తామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో పిడియస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు
రాజశేఖర్,సునీల్, మహర్షి, సహాయ కార్యదర్శులు రాజేష్,లోకేష్, రమణ,సావిత్రి,
ప్రసాద్, నరేంద్ర రామయ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# హోంగార్డులను అభినందించిన
# అదనపు ఎస్పీ సంతోష్

**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** తోటి సహోద్యోగుల కుటుంబాలకు సహాయం చేయడానికి
మరణించిన హోంగార్డుకి ఒక్కరోజు వేతనం అందించిన పల్నాడు జిల్లా హోంగార్డులు
అభినందించిన ఎస్పి తెనాలి రూరల్ పీఎస్ నందు విధులు నిర్వర్తిస్తూ ది. 18.02.2025
వ తేదీన హెచ్ జి582వై. శ్రీనివాస్ హార్ట్ ఎటాక్ వలన మరణించడం జరిగింది. అందుకు
గాను శ్రీనివాస్ కుటుంబానికి హోం గార్డులు అందరూ వారి ఒక రోజు వేతనం మొత్తం
రూ. 5,00,000/- సాయం చేసారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో రూ. 5,00,000/-
చెక్కును జిల్లా అదనపు ఎస్పీ సంతోష్ చేతుల మీదుగా శ్రీనివాస్ భార్య అయిన వై కళ్యాణి
కి అందచేశారు సాటి హోమ్ గార్డులకు సాయం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు
వచ్చిన పల్నాడు జిల్లా హోమ్‌గార్డులను అదనపు ఎస్పి అభినందించారు ఈ కార్యక్రమం
లో అదనపు ఎస్పీ దేవి సంతోష్‌తో పాటు హోంగార్డు ఆర్.ఐ యస్.కృష్ణ పాల్గొన్నారు.



## హిందూ ఫార్మశీ కళాశాల విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు




**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** స్థానిక అమరావతి రోడ్డులో హిందూ ఫార్మసీ కళాశాల, సేవాసంస్థ (ఎన్ ఎస్ ఎస్), డాక్టర్ అగర్వాల్స్ ఐ హాస్పిటల్ సంయుక్తంగా విద్యార్థులకు, కళాశాల సిబ్బందికి జూలై 8,9,10 తేదీలలో ఉచితంగా కంటిచూపు పరీక్షలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి. నాగభూషణం తెలిపారు. ఈ కార్యక్రమానికి గుంటూరులోని డాక్టర్ అగర్వాల్స్ ఐ హాస్పిటల్ మేనేజర్ వంశీ కృష్ణ పర్యవేక్షణ లో ముగ్గురు టెక్నీషియన్ లు పాల్గొని సుమారు 350 మందికి కంటి చూపు పరీక్షలు నిర్వహించారు. సమీప దృష్టి లోపం లేదా దూర దృష్టి లోపం ఉన్న వారికి అవసరమైన కళ్ళ అద్దాలను సూచించారు. శుక్లాలు, గ్లకోమ లాంటి పెద్ద సమస్యలకు స్పెషలిస్ట్ సలహా తీసుకోమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హాస్పిటల్ సిబ్బంది కి కళాశాల యాజమాన్యం వారు శాలువా, మొమెంటో తో సత్కరించారు. కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు , ఫార్మ డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎ.రాజేష్ తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సందడిగా వివా పేరెంట్ టీచర్ మీటింగ్

**పెదకాకాని మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం వివా ది స్కూల్ నందు నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ సందడిగా సాగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులకు చిన్నారులతో సరదాగా ఆడిపాడారు, అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రగతి గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సెంటర్ స్టేజ్ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సృజనాత్మకత, ప్రతిభ మేళవింపుతో ప్రదర్శించిన కళలు, సాంస్కృతిక నృత్యాలు, గీతాలు తల్లిదండ్రులను అలరించాయి. విద్యార్థులు సెంటర్ స్టేజ్ వేదికపై సెయింటింగ్, డ్రామా, సంగీతం, సాంస్కృతిక, ఆధునిక నృత్యాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎలి కమాండర్ కె.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ చదలవాడ సరళ పి.వై.పి కోర్డినేటర్ ఏ.కే.మాధవి, అధ్యాపకులు పాల్గొన్నారు.




## విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధే కూటమి ప్రభుత్వం లక్ష్యం : టీడీపీ

- తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు



**తాడేపల్లి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధే కూటమి ప్రభుత్వం లక్ష్యమని టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి.టి.యం.కార్యక్రమం గురువారం తాడేపల్లి పోలకం పాడు ఎంపియూపి స్కూల్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వెంకట్రావు మాట్లాడుతూ పాఠశాల పండగ రాష్ట్ర విద్యా విప్లవానికి నాంది అని విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో విభిన్న రకాల పథకాల అమలుతో విద్యా వ్యవస్థకు కొత్త వెలుగులు వచ్చాయన్నారు. విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో పేరెంట్స్, టీచర్స్, సొసైటీ కలిసి పని చేయడమే లక్ష్యమన్నారు. అనంతరం టీడీపీ సీనియర్ నాయకులు ఇట్టా పెంచలయ్య 60 మంది విద్యార్థులకు ప్లేట్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ తాడేపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు, టీడీపీ ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ఇట్టా భాస్కర్, మాజీ కౌన్సిలర్ సైకం నిలిమా దేవి, మంగళగిరి మార్కెట్ యాడ్ డైరెక్టర్ ఉయ్యాల శ్రీనివాసరావు,18 వార్డ్ అధ్యక్షురాలు ప్రభావతి, 18 వ వార్డ్ కార్యదర్శి సాంబశివరావు, కొమ్మన గోపి,దర్శి హరికృష్ణ,స్కూల్ చైర్మన్ పవిత్ర, కె. నరసింహరావు పాల్గొన్నారు.

## రవాణాకు టెండర్

**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** ఐసిడిఎస్ కార్యాలయం నుండి అంగన్వాడీ కేంద్రాలకు బాలామృతం రవాణా చేసే టెండర్కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ కార్యాలయ సిడిపిఓ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అందులో వివరాలు ప్రకారం రవాణాకు సంబంధించి పేపర్స్ ఫుల్ ఫోర్సులో ఉండాలన్నారు. జూలై 25 నుంచి రెండు సంవత్సరాలు కాలవ్యవధి ఉంటుందన్నారు. రెండున్నర కేజీల ప్యాకెట్ కు ఐదు రూపాయలు ఇవ్వటం జరుగుతుందన్నారు. టెండర్ వేయటానికి 20 వేల రూపాయలు డిడి దరఖాస్తు తో పాటు అందించాలన్నారు. రవాణా చేయకుండా మధ్యలో ఆపేసిన, పక్కదారి పట్టించిన 20 వేల రూపాయలు డిడి తిరిగి ఇవ్వటం జరగదు అన్నారు. రవాణా మొదలుపెట్టిన తర్వాత ప్రతి నెలలో ఐదు నుంచి ఏడు రోజుల్లోపు పూర్తి చేయాలన్నారు. నిబంధనలకు ఇష్టమైన వారు మాత్రమే టెండర్ దాఖలు చేయాలని కోరారు. టెండర్ దాఖలు చేసేవారు 75తాళ్లూరు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## రైతన్న శ్రేయస్సుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- రాజకీయ లబ్ధికోసం జగన్ సమస్యలు సృష్టిస్తున్నారు
- పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విమర్శ

**తెనాలి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఇబ్బందికర ఆర్థిక పరిస్థితి రైతాంగానికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. తెనాలిలోని ఆయన కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతాంగానికి గతంలో ఎన్నడు లేని విధంగా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ సూచనలతో పౌరసరఫరాల శాఖ ద్వారా రైతులకు భరోసా కల్పిస్తున్నదని అన్నారు. వ్యవసాయ రంగ కోసం అనేక సంస్కారలను తెచ్చామని చెప్పారు. గత వైసిపి ప్రభుత్వంలో రైతులు ధ్యానం అమ్మకాలకు రైతులు పడిగాపులు పడ్డారన్నారు. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా రైతు సూచించిన విధంగా ధాన్యం కొనుగోలు చేసి 24 గంటలు గడవకముందే నగదు ఖాతాల్లో జమజేసి చరిత్ర సృష్టించామని స్పష్టంచేశారు. గత ప్రభుత్వం రైతులకు బకాయిలు పెట్టీ చేతులు దులుపుకుంటే కూటమి ప్రభుత్వం బకాయిలు మొత్తం చెల్లించిందన్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు వచ్చిన రైతాంగం నుంచి ధాన్యం కొనుగోలు చేసినట్లు చెప్పారు. గతంలో వైసీపీ ప్రభుత్వం దళారులు పెద్దలు కలసి రైతాంగాన్ని నష్టం కలిగించి ఇబ్బందులు పెట్టారని ఆరోపించారు. రబీ మాసంలో ఎన్ని సమస్యలు వచ్చిన కేంద్ర ప్రభుత్వ సహకారంతో రైతులకు బరోసా కల్పించేవిధంగా ముందుకు వెళ్ళామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంరైతులను ఏ విధంగా నష్టం చేశారో ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని కోరారు. జగన్ సమాజంలో అలజడి సృష్టించి లా అండ్ ఆర్డర్ సమస్యలు తెచ్చే విధంగా ప్రవర్తించడం సరికాదన్నారు. కూటమి ప్రభుత్వం పై వైసీపీ పార్టీ దుష్ప్రచారం మానుకోవాలని హితవు పలికారు. ఎన్ని కష్టాలు ఉన్నా రైతులు ఎక్కడ ఇబ్బందులు పడకూడదని నూతన టెక్నాలజీ నీ ఉపయోగించి ఆదుకుంటున్నామని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు చేసిన 30వేల మంది రైతులకు 650కోట్ల విడుదల చేసినట్లు చెప్పారు. 40రోజులు ఆలస్యం అయినందుకు రైతాంగం మన్నించాలని మరొక సారి ఆలస్యం అవ్వకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో అన్ని పంటలు పండించే రైతాంగానికి ఇబ్బంది పడకుండా చూసామని హామీ ఇచ్చారు.

సమాజంలో పార్టీ అధినేత ఇలా వ్యవహరించటం మంచిది కాదని మేము ఎప్పుడూ రైతుల దగ్గర చిల్లర రాజకీయాలు చెయ్యలేదని ఎద్దేవా చేశారు. ఐదు ట్రాక్టర్లు దొంగ




చాటుగా తీసుకొచ్చి రైతు పండించిన పంటను దుర్మార్గంగా ఫోటోలు,విడియో కోసం తొక్కించడం విచారకరమన్నారు. ఎవరి పైచాహిక ఆనందం కోసం పంటను తొక్కించారని ప్రశ్నించారు. గతంలో మనుషులను తొక్కించారు ఇప్పుడు పంటలను తొక్కిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పట్ల నిజాయితీగా మాట్లాడేటట్టు అయితే చర్చకు రండి సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకురండి అని హితవు పలికారు. వ్యక్తిగత విమర్శలు పోలీసులపై దాడులు మానుకోవాలని సూచించారు. ఎస్పీ స్థాయి అధికారులను డీఎస్పీ అధికారులను బెదిరించి కాళ్ళు చేతులు తీస్తామనడం ఇదా సమాజానికి మీరు ఇచ్చే సందేశం అని నిలదీశారు. రైతులతో నేరుగా మాట్లాడే దైర్యం జగన్ కు లేదన్నారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు ఉంటే అస్సాంబీలో ప్రస్తావించాలి గానీ ఇదేమీ పరామర్శలు అంటూ వ్యంగంగా విమర్శించారు. ప్రజలను రైతులను, మహిళలను రక్షించే బాధ్యత కూటమి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు.

## అభివృద్ధే ధ్యేయం



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** ప్రజా సంక్షేమం, అభివృద్ధి తెలుగుదేశం పార్టీ ధ్యేయమని టిడిపి జిల్లా కార్యదర్శి అర్తిమళ్ళ రమేష్ అన్నారు. గురువారం మండలంలోని తాళ్లూరు, పెదకూరపాడు గ్రామాలలో సుపరిపాలనలో తొలి అడుగు పేరుతో ఇంటింటికి టిడిపి నాయకులు పర్యటిస్తున్నారు. గ్రామంలోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెన్షన్లు అందుతున్నాయా, గ్యాస్ సబ్సిడీ వస్తుందా, పిల్లలకు తల్లికి వందనం అమౌంట్ వచ్చాయా తదితర అంశాలపై టిడిపి బృందం అడిగి సమాధానాలు రాబట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, బెల్లంకొండ రాంగోపాల్రావు,గల్లా బాబురావు, వడ్లమూడి అప్పారావు,అంద్ర ప్రసాద్ ప్రసాదు, షేక్ ముంతాజ్, మలాట్ రఫీ,అజ్మల్లా, మలాట్ రఫీ,గుడిపూడి బాబురావు, మిట్రీ మౌలాలి, 163 బూత్ కన్వీనర్ షేక్ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకం : కలెక్టర్ పి.అరుణ్ బాబు

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** విద్యార్థుల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు అన్నారు. జిల్లా వ్యాప్తంగా పండగ వాతావరణంలో మెగా పీటీఎం 2.0 గురువారం నిర్వహించారు. పచ్చని తోరణాలతో విద్యాలయాలు కళకళలాడాయి. స్కూల్ కి పంపిస్తున్నాం, ఉపాధ్యాయులదే బాధ్యత అనే ఆలోచన తల్లిదండ్రులు విడనాడాలన్నారు. పిల్లల ప్రవర్తన, మార్కులు తల్లిదండ్రులు గమనించుకుంటూ ఉండాలన్నారు. బడి నుంచి వచ్చిన పిల్లల కోసం కనీసం ఒక అరగంట కేటాయించాలని, సెల్ ఫోన్లు ఇచ్చి తమ పనుల్లో మునిగిపోవద్దన్నారు. వారానికోసారి పాఠశాలను సందర్శించి పిల్లల చదువుల గురించి ఆరా తీయాలన్నారు. సత్తెనపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పీటీఎం 2.0 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సైతం విద్యార్థులతో సున్నితంగా ప్రవర్తించాలని, గురువుల ప్రవర్తనను పిల్లలు అనుకరిస్తారనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. చదువుతో పాటూ క్రమశిక్షణ ముఖ్యమని, క్రమ శిక్షణ లేని విద్యతో ఉపయోగం లేదని విద్యార్థులకు హితబోధ చేశారు. ఈ సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక మార్కులు మన జిల్లానుంచే నమోదైన విషయాన్ని గుర్తు చేసి ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. విద్యార్థుల చేత తల్లులకు పాద పూజ, తాగు లాగుడు పోటీ వంటి కార్యక్రమాలు



నిర్వహించారు. తల్లి పేరుతో మొక్క నాటే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో చంద్రకళ, ఆర్డీవో రమణా కాంత్ రెడ్డి, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి ప్రత్యేక పూజలలో పాల్గొన్న కన్నా



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** గురు పౌర్ణమి సందర్భంగా స్థానిక శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ గురువారం సత్తెనపల్లి పట్టణంలోని శరభయ్య గ్రౌండ్స్, రఘురామ్ నగర్ లోని సాయిబాబా దేవాలయాలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజక వర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, వార్డు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం



**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** సత్తెనపల్లి డిపో పరిధిలోని ప్రయాణీకుల సమస్యల పరిష్కారానికి, సలహాలు, సూచనలు అందించేందుకు ఈ నెల 11న డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ జి.ఎస్.వి.వి.కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11.00 గంటల నుంచి 12.00 గంటలవరకు నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. ప్రయాణీకుల సమస్యలు, మెరుగైన సేవలకు 9959225429 నెంబరు కు సంప్రదించాలన్నారు.

## హర్షకు అభినందనలు వెల్లువ



**పెదనందిపాడు , మేజర్ న్యూస్ :** ప్రత్తిపాడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా ఏకగ్రీవముగా ఎన్నికయిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు చాగంటి సత్యహర్షకు పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సత్య హర్షను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హర్ష మాట్లాడుతూ నాకు ఈ పదవి వచ్చినందుకు చాలా సంతోషంగా ఉన్నదని, ఈ పదవి రావడానికి, నాకు మద్దతుగా ఉన్న పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ నర్రా బాలకృష్ణ, ముద్దన నాగరాజకుమారి, ముద్దన రాఘవయ్య, నాయకులు రావి శివరామకృష్ణయ్య, దివ్వి నాగరాజ, నూతి శ్రీనివాస్, పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## గురువుల స్థానం పదిలం

**– యోగ గురువు శ్రీనివాసరావును ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే నసీర్**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** సమాజంలో గురువుల స్థానం పదిలమని, ఆ గురువులను పూజించటం దేవునితో సమానమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా గురువారం స్థానిక శాసన సభ్యుల వారి కార్యాలయంలో యోగా గురువు జుజ్జూరి శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు. యోగాంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో జుజ్జూరి శ్రీనివాసరావు యోగా శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణ ద్వారా యోగ ప్రాముఖ్యతను వివరించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో వందల మంది అభ్యాసకులకు శిక్షణ ఇచ్చారు. గురు పౌర్ణమి సందర్భంగా జుజ్జూరి శ్రీనివాసరావును ఎమ్మెల్యే నసీర్ ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. గురువల్లు పూజించుకోవడం అందరి బాధ్యత అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమా శంకర్, మద్దిరాల మ్యాని, కొత్తూరు వెంకట్, వాకా వీరారెడ్డి, గుడిపల్లి వాణి, వంగర ఏడుకొండలు, రాజశేఖర్, మొవ్వ శైలజ, లోకేష్, చల్లా ఆంజనేయ ప్రసాద్, గుడిపల్లి నవీన్, మధు, తదితరులు పాల్గొన్నారు.

# ఏం లఘు ఉద్యోగ భారతి రాష్ట్ర అధ్యక్షులుగా తులసి యోగిష్ చంద్ర ఎన్నిక



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** లఘు ఉద్యోగ భారతి సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులుగా తులసి యోగేష్ చంద్ర ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో గత రెండు సంవత్సరాల సంస్థ ప్రగతి, ఆర్థిక నివేదికను సమర్పించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా లఘు ఉద్యోగ భారతి అఖిల భారత సంఘటన కార్యదర్శి ప్రకాష్ చంద్ర హాజరై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర లఘు ఉద్యోగ భారతి నూతన కమిటీని ప్రకటించి, మార్గనిర్దేశం చేశారు. శ్రీ ప్రకాష్ చంద్ర మాట్లాడుతూ ఆంగ్లేయులు మన దేశం వచ్చే నాటికే దేశం స్వయం సమృద్ధిగా ఉందని, మన ఆహారం, మన వస్త్రాలు మనమే తయారు చేసుకునే వారమని గ్రామాలలో సైతం విద్యాభ్యాసానికి గురుకులాలు ఉండేవని దినదినాభివృద్ధి చెందుతూ ఈనాడు మన దేశం పాకిస్తాన్, చైనా వంటి శత్రు దేశాలకు దీటుగా సమాధాన మిస్తోందని అన్నారు. దేశాభివృద్ధికి చిన్న, పెద్ద తరహా పరిశ్రమలు ముందుకు రావాలని కోరారు. చిన్న తరహా పరిశ్రమలు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి 'లఘు ఉద్యోగ భారతి' జాతీయ స్థాయిలో పోరాడుతుందని వివరించారు. రాష్ట్ర కమిటీ అధ్యక్షులుగా తులసి యోగిష్, ప్రధాన కార్యదర్శిగా అట్లూరి రమేష్, కోశాధికారిగా ధరణీష్ ధనికుల, ఉపాధ్యక్షులుగా కమల నయన్ బంగ్, రామలింగ, నల్లమోతు శివప్రసాద్, సంయుక్త కార్యదర్శిగా గుత్తా సుబ్రహ్మణ్యేశ్వరరావు, కార్యదర్శులుగా అట్లూరి సునీతా నారాయణ, హరిదాసుల చంద్ర శేఖర్, తోట రామకృష్ణ, దాట్ల తిరుపతి రాజు, ఎక్సిక్యూటివ్ కమిటీ సభ్యులుగా శ్రీధర్ చిట్టిప్రోలు, విఠల్ ప్రసాద్, మార్పు వెంకటేశం, పందిళ్లపల్లి ప్రవీణ్, రాజులపాటి వెంకట రాజశేఖర్ ఎన్నుకోబడినట్లు శ్రీ ప్రకాష్ చంద్ర తెలిపారు. తులసి యోగిష్ చంద్ర లఘు ఉద్యోగ భారతి నూతన అధ్యక్షులుగా ఎన్నికైనందుకు పలువురు సభ్యులు ఆయనను అభినందించారు. తులసి గ్రూప్ అధినేత తులసి రామచంద్ర ప్రభు, పాపులర్ షూమార్ట్ అధినేత చుక్కపల్లి అరుణ్ కుమార్, రామచంద్ర బ్రదర్స్ అధినేత పుప్పాల సుబ్బారావు, ఆక్వా వాటర్ కంపెనీ అధినేత సాయి, సత్యా ఇంపెక్స్ అధినేత తోటా రామకృష్ణ ఇంకా పలువురు సభ్యులు వివిధ చిన్న తరహా పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ప్రస్తావించగా రాష్ట్రం లోని చిన్న తరహా పరిశ్రమల సమస్యల పరిష్కారానికి తన శాయశక్తులా పనిచేస్తానని అయితే సభ్యుల సంఖ్య పెరిగినప్పుడే మన వాణి గట్టిగా వినిపించటానికి అవకాశముంటుందని, సభ్యుల సంఖ్య 150 నుండి 1000 వరకు పెరగటానికి కృషి చేస్తానని యోగిష్ అన్నారు. నేడు చిన్న, పెద్ద తరహా పరిశ్రమలు ఎదుర్కొనే ఎటువంటి సమస్యలనైనా జాతీయ స్థాయిలో ప్రభుత్వ దృష్టికి లేదా బహుళ జాతీయ కంపెనీల దృష్టికి తీసుకువెళ్లేందుకు వారితో 'లఘు ఉద్యోగ భారతి' అనుసంధానం కలిగివుందని గత 2, 3 సంవత్సరాలలో వ్యవస్థాగత, ఉత్పాదక, మార్కెటింగ్ స్థాయిలో సలహా, సంప్రదింపులను అందించే అనేక ప్రభుత్వ వ్యవస్థలు అందుబాటులోకి వచ్చాయని వివరించారు. అటువంటి వ్యవస్థల గురించి మనం పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని యోగిష్ అన్నారు. నూతనంగా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన అట్లూరి రమేష్ వందన సమర్పణ కావించారు.

### ఘనంగా దుగ్గిరాల మండల గ్రామాల్లో

# తల్లిదండ్రు లుఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం





**దుగ్గిరాల, మేజిన్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని గ్రామాలలోని పాఠశాలల్లో గురువారం తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశంను ఘనంగా నిర్వహించారు .దుగ్గిరాల లోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఎస్. శోభా దేవి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయగా హాజరైన తల్లిదండ్రులకు, ముఖ్య అతిథులకు పాఠశాల విద్యార్థు ను. పేపర్ బొకేలతో స్వాగతం పలికారు .ముందుగా సరస్వతి దేవి విగ్రహానికి పూలమాల లువేసి నివాళులర్పించారు తదనంతరం. విద్యార్థు నులు ప్రదర్శించిన కోలాటం. తో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు హాజరైన తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తల్లి పేరుతో మొక్కలు పంపిణీ చేశారు .విద్యార్థు నులు తల్లిదండ్రులను గౌరవించి ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను శ్రద్ధగా విని పాఠశాలకు, తల్లిదండ్రులకు గురువులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థునులు తల్లులు పాదాలను కడిగి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థు ను.లు. తదితరులు పాల్గొన్నారు . బాలుర పాఠశాలలో జరిగిన ఆత్మీయ సమావేశంలో మాజీ రాష్ట్ర ప్రతులు సర్వేపల్లి రాధాకృష్ణన్ ,అబ్దుల్ కలాం విగ్రహాలకు పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రత్న.రాణి , ఎంపీడీవో. ఏ ,శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ ,పంచాయతీ కార్యదర్శి కె.వివేకానంద , ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. మండల పరిధిలోని చిలువూరు గ్రామంలో మండల పరిషత్ పాఠశాలలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఎంపీపీ షేక్ జబీన్, సర్పంచ్ చిలువూరు మాణిక్యమ్మ ,మాజీ జడ్పిటిసి యేళ్ళ జయలక్ష్మి ,పంచాయతీ కార్యదర్శి శరత్ , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యతో పాటు వినయం..విలువలతో కూడిన

# బోధనతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్ : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,మేజర్‌న్యూస్:** రాష్ట్ర విద్యార్థులు చదువుతో పాటు అన్నిరంగాల్లో ఉన్నతంగా ఎదగాలన్న సదుద్దేశంతోనే కూటమి ప్రభుత్వం రాష్ట్ర విద్యారంగాన్ని కొత్తపుంతలు తొక్కిస్తోందని, నూతన విద్యాప్రమాణాలతో విద్యార్థుల బంగారు భవిష్యత్ కు బాటలు వేస్తోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. విద్య ఒక్కటే ముఖ్యం కాదని. వినయం విలువలతో కూడిన బోధనతోనే విద్యార్థులు ఉన్నతంగా రాణిస్తారని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. గురువారం ఆయన నాదెండ్ల మండలం గణపవరం జడ్పీ హైస్కూల్, పట్టణంలోని శ్రీ శారదా జిల్లా పరిషత్ హైస్కూల్ లో జరిగిన పేరెంట్స్ టీచర్స్ మెగా మీట్ తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం లో పాల్గొన్నారు. తొలుత గణపవరం జడ్పీ హైస్కూల్ కు వెళ్లిన ఆయన అక్కడ దాతల సహకారంతో రూ. 35లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న ప్రహరీ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అనంతరం విద్యార్థుల..తల్లిదండ్రులతో ప్రత్యేకంగా సమావేశంపై ప్రభుత్వ పనితీరు, విద్యాశాఖ మంత్రి లోకేశ్ చేపట్టిన సంస్కరణలపై చర్చించారు. తల్లికి వందనం సాయంపై తల్లిదండ్రుల అభిప్రాయాలు తెలుసుకున్న ఎమ్మెల్యే ఆ పథకం యొక్క లక్ష్యాన్ని వారికి వివరించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రధాన వేదికపై నుంచి విద్యార్థులు. తల్లిదండ్రులు. గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు.

**వివిధ పాఠశాలల్లో :**

చిలకలూరిపేట పట్టణంలోని 34 వార్డు పోలిరెడ్డి పాలెం ఉన్న పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్డు కౌన్సిలర్ జంగా సుజాత హాజరయ్యారు. మాజీ కౌన్సిలర్ టి అంజిరెడ్డి పెద్దలు టి బలరాం రెడ్డి నా గురువల్లి పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జే హైమావతి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పి.శైలజ,పోటు శ్రీనివసరావు, కే అరుణ జి ఆదిలక్ష్మి,సి హెచ్ నవ్య శ్రీ పేరెంట్స్ కమిటీ సభ్యులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



పట్టణంలోని భారతరత్న ఇందిరాగాంధీ మున్సిపల్ హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండలంలోని పసుమర్రు శ్రీ మద్ది కామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం ఈరోజు పండుగ వాతావరణం లో జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై హనుమంతరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మద్ది లక్ష్మయ్య కంపెనీ డైరెక్టర్ మద్ది వెంకటేశ్వర్లు హాజరయ్యారు. కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు,పూర్వ విద్యార్థి సంఘ వైస్ చైర్మన్ గోపాళం మధుసూదన్ రావు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు తోట శివకుమార్,పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ కోటా సుదర్శన్ , వైస్ చైర్మన్ షేక్ గౌసియా ,పాఠశాల పూర్వ విద్యార్థి ప్రతినిధి గద్దె హరిబాబు , మద్ది రామ సుబ్బారావు , కనమర్లపూడి అనుదీప్ డెడిరో , గడిపూడి శ్రీహరి, దేవినీడి బంగారు బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమిష్టి కృషితోనే విద్యార్థులు అభివృద్ధి పథంలోకి వస్తారు




జిల్లా ఎస్పీ కంచి.శ్రీనివాసరావు



**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** ఈరోజు లింగంగుంట్ల లోని శంకరభారతి ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీట్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన ఎస్పీ కి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పుష్పగుచ్చాలు అందజేసి సాదర స్వాగతం పలికారు. ఎస్పీ మాట్లాడుతూనేటి పోటీ ప్రపంచంలో విద్యార్థుల విజయానికి మెరుగైన నైపుణ్యాలు ఎంతో అవసరం మారుతున్న కాలానికి అనుగుణంగా చురుకుతనం, సున్నితత్వం, బాధ్యతా యుగంగా ఆలోచించే ధోరణి పెంపొందించుకోవాలనితెలిపారు. మార్కుల వెంట పరిగెడుతూ విద్యార్థులలో మానసిక ఒత్తిడి పెరుగుతుంది. దీనినీ తగ్గించేందుకు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కలిసికట్టుగా ముందడుగు వేయాలి మాదకద్రవ్యాల వ్యసనాలు,సోషల్ మీడియా వ్యసనం నుండి వారిని దూరంగా ఉండడానికి బాధ్యతాయుతంగా తల్లిదండ్రులు వ్యవహరించాలి అని తెలిపారు విద్యార్థుల యొక్క కదలికలపై తల్లిదండ్రులు నిరంతరం ఓ కంట కనిపెడుతూ వారు చేసే పనులపై దృష్టి కేంద్రీకరించాలి అని తెలిపారు. మీకు ఏ సమస్య ఉన్న మీ తల్లిదండ్రులతోనూ ఉపాధ్యాయులతో ధైర్యంగా తెలుపుకొని ఆ సమస్య నుంచి ఉపశమనం పొందాలి గాని దానినేతలుచుకుంటూనిరుత్సాహపడకూడదు అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ జె.వి సంతోష్ , రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు , నరసరావుపేట ఆర్డీవో, శంకర భారతి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాష్ట్ర విద్యావ్యవస్థలో విప్లవానికి నాందిగా మెగా పీటీఎంలు : చీఫ్ విప్ జీవీ







**వినుకొండ మేజర్ న్యూస్ :** తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశాల్లో పాల్గొన్న చీఫ్ విప్ జీవీ రాష్ట్రప్రభుత్వం, మంత్రి లోకేష్ ప్రతిష్ఠాత్మకంగా తల పెట్టిన మెగా పేరెంట్, టీచర్స్ మీటింగ్‌లు విద్యావ్యవస్థలోనే కొత్తవిప్లవానికి నాందిగా నిలవబోతున్నాయన్నారు చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మె ల్యే జీవీ ఆంజనేయులు. అయిదేళ్ల వైకాపా పాలనలో అన్నివిధాలుగా దెబ్బతిన్న పాఠశాల విద్యకు కొత్త ఊపిరిలు ఇవ్వడంతో పాటు అయిదేళ్లలో దేశంలోనే ఆదర్శంగా నిలిపేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయన్నారాయన. వినుకొండ ఒకటో వార్డులోని బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశం లో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించి భవిష్యత్‌లో ఏం కావాలనుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులు పరిశీలించారు. పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, ఉద్యోగులు, అధికారులు, దాతలు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు గిన్నిస్ బుక్ రికార్డు దిశగా ఒకేరోజు 2 కోట్ల మందితో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశాన్ని విజయవం తంగా నిర్వహించామన్నారు. పీటీఎంతో పాటు ప్రతి శనివారం నైతిక విలువల బోధన, ఆట పాటలతో పిల్లల మానసిక వికాసానికి తోడ్పాటు అందిస్తూ నో బ్యాగ్ డే అమలు చేస్తున్నామన్నా రు. తెలుగుదేశం గత ప్రభుత్వ హయాంలో విద్యా ప్రమాణాల్లో దేశంలోనే 3వ స్థానంలో ఉన్న రాష్ట్రాన్ని జగన్ 19వ స్థానానికి దిగజార్చారని మండిపడ్డారు. వైసీపీ పాలనలో మాతృభాషకు తీరని నష్టం చేకూర్చారని, మాతృభాషలో విద్య నేర్చుకునే హక్కును కూడా కాలరాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు మెగా పీటీఎంల ద్వారా విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం కలిసి పనిచేసే సంస్కృతిని స్థాపించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంగా విద్యా రంగాన్ని ఆధునికంగా మార్చుతూ ప్రపంచానికి అవసరమైన మేలిమి మానవ వనరులుగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ముందుకు తీసుకెళ్తున్నారని వెల్లడించారు. పేదరికం కారణంగా ఎవరూ చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ఎంతమంది పిల్లల్ని చదివిస్తే అంతమందికి రూ. 13 వేల చొప్పున అర్హులైన 67. 27 లక్షలమంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో దాదాపు రూ. 10 వేల కోట్లు జమ చేశామన్నారు. కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవడమనేది ఒక అదృష్టంగా, గర్వకారణంగా భావించే మంచి రోజులు వచ్చాయన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని, అదనపు తరగతి గదుల నిర్మాణం చేపడుతున్నామని, ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క భవనం కూడా నిర్మించలేదని, కనీసం మరుగుదొడ్లు కూడా ఏర్పాటు చేయలేకపోయారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉన్నత స్థితికి తల్లిదండ్రులే కీలకం

**– జాతీయ బీసీ బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు**




**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్:** జలగం రామారావు మెమోరియల్ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల గుంటూరు నందు మెగా పేరెంట్స్ విద్యార్థులు యాజమాన్యం విద్యా కమిటీ సభ్యులతో గురువారం నాడు స్కూలు ఆవరణలో ప్రధానోపాధ్యాయులు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో ఆత్మీయ సమావేశం నిర్వహించడమైనది. ఈ సమావేశానికి జాతీయ బీసీ బహుజన ఫ్రంట్ అధ్యక్షులు తాటికొండ నరసింహారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ జలగం రామారావు ఉన్నత పాఠశాలను అభివృద్ధి చేయటంలో పిల్లలు అత్యున్నత మార్కులు సాధించటంలో ఉపాధ్యాయులు ఎంతో కీలకపాత్ర వహించారని అభినందించారు. గత ప్రభుత్వం విద్యా దీవెన క్రింద కేవలం ఒక్క విద్యార్థికి మాత్రమే ఆర్థిక సహాయం అందించారని నేటి ప్రభుత్వం విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ సర్వతో కుటుంబంలో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంతమందికి విద్యా జీవితం కింద ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు అందించటం గొప్ప శుభ పరిణామం అని నరసింహారావు పేర్కొన్నారు. ప్రభుత్వం అందించేటటువంటి పథకాలను ప్రతిఒక్కరూ అందిపుచ్చుకోవాలి అని పిలుపునిచ్చారు. జలగం రామారావు ఉన్నత పాఠశాలలో ఒక విద్యార్థి 582 మార్పులు సాధించడంతో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసింహారావు విద్యార్థి తల్లికి ప్రైజ్ మనీ అందించటమైనది. ప్రధానోపాధ్యాయులు గోపాలకృష్ణ స్పందిస్తూ 2025 26 సంవత్సరానికి సంబంధించి పదో తరగతిలో అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థికి పదివేల రూపాయలు ఇస్తామని చెప్పించడం జరిగింది. అనంతరం స్కూల్ కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు ముఖ్యఅతిథిగా పాల్గొన్న తాటికొండ నరసింహారావుని దుశ్శాలువతో పూలమాలలు వేసి సత్కరించటమైనది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు స్కూలు ఉపాధ్యాయులు కమిటీ మెంబర్స్ ఎన్సిసి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనే లక్ష్యంగా సుపరిపాలన : కన్నా



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** మండలంలోని భృగుబండ గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ పాల్గొన్నారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా సుపరిపాలన సాగుతుందని, కూటమి ప్రభుత్వంఇచ్చిన ప్రతి హామీలని 80% శాతం పూర్తి చేశామని కన్నా లక్ష్మీనారాయణ చెప్పారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది...ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ అందిస్తామని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని అన్నారు. ఇంటి ఇంటికి వెళ్లి ప్రజలతో నేరుగా చర్చించి పథకాల గురించి తెలుసుకున్న కన్నా ...సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలు ప్రజలకు స్వయంగా ఆయన వివరించారు. ప్రతి ఇంటిలో సమస్యలు తెలుసుకొని, వాటిని మై టిడిపి యాప్‌లో స్వయంగా నమోదు చేసి, వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. గత ప్రభుత్వంలో అమ్మ ఒడి అందరికీ ఇస్తామని చెప్పి మోసం చేసి ఒకరికే పరిమితం చేశారు..కూటమి ప్రభుత్వం లో సూపర్ సిక్స్ పథకాల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే నన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ హెూదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాకాంబరీదేవిగా పోలేరమ్మ అమ్మవారు





**యడ్లపాడు,మేజర్ న్యూస్:** ఆషాఢ మాసం,గురు పౌర్ణమిని పురస్కరించుకొని మండలంలోని బోయపాలెం లోని శ్రీపోలేరమ్మ,పోతురాజుస్వామి వారి దేవస్థానంలో గురువారం పోలేరమ్మ అమ్మవారికి భక్తులు కూరగాయలతో ప్రత్యేక అలంకారం,పూజలు చేశారు. అనంతరం శాకాంబరీ దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చి కనువిందు చేశారు. గురు పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అలంకారం, పూజలు చేశారు. అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ చైర్మన్ బద్దుల చినవీరయ్య,ఆలయ నిర్మాణ దాతలు బద్దుల చిన బ్రహ్మయ్య,బద్దుల శివప్రసాద్, మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గురుపౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,మేజర్‌న్యూస్:**

గురుపౌర్ణమి చాలా విశేషమైన రోజని, ఈనాడు మహార్షులు.. యోగులు.. తపస్సంపన్నులతో పాటు విద్యనేర్పిన గురువుల్ని స్మరించుకోవడం వీలైతే వారిని పూజించడం వల్ల సద్గతులు ప్రాప్తిస్తాయని ప్రత్తిపాటి చెప్పారు. విద్యనేర్పిన గురువుల్ని గౌరవించలేని వారు జీవితంలో ఎప్పటికీ రాణించలేరన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా స్థానిక పురుషోత్తమపట్నంలోని సాయిబాబా మందిరంలో గురువారం జరిగిన ప్రత్యేక పూజల్లో ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన పలు కార్యక్రమాల్ని పరిశీలించిన ఎమ్మెల్యే భక్తులతో కలిసి సాయినాథుని పల్లకీ సేవలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రత్తిపాటి భక్తులకు స్వయంగా వడ్డించారు.



# డిగ్రీ ఏదైనా... స్కిల్స్ ఉంటేనే ఉద్యోగం




- రాష్ట్రంలో 10 లక్షల మంది నిరుద్యోగులు
- నిరుద్యోగ ఇంజనీర్లు 4 లక్షల మంది
- సాఫ్ట్వేర్ కంపెనీలల్లో 2 లక్షల ఉద్యోగ ఖాళీలు ఉన్నాయి
- స్కిల్స్ లేకపోవడం వల్ల ఉద్యోగాలు అందుకోలేకపోతున్నారు
- పల్నాడు జిల్లాలో మొత్తం పట్టభద్రులు
- దాదాపు 1.5లక్షల మంది స్కిల్స్ లేని విద్యార్థులు 90,000 మంది
- ఇందులో ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులు 25,000 మంది

**పల్నాడు జిల్లా ప్రతినిధి, నేటి దినపత్రిక సూర్య**
2024 గణాంకాల ప్రకారం భారతదేశంలో సగటు నిరుద్యోగ రేటు 7.5శాతంగా ఉంది, కానీ యువత (15-29 ఏళ్లు)లో ఈ రేటు గణనీయంగా ఎక్కువగా ఉంది. ఆంధ్రప్రదేశ్లో నిరుద్యోగ రేటు గ్రామీణ ప్రాంతాల్లో 3.4శాతం, నగరాల్లో 5.1శాతంగా ఉంది. రాష్ట్రంలో సుమారు 10 లక్షల మంది యువత నిరుద్యోగంతో ఉన్నట్లు అంచనా ఉంది. ఇందులో ఇంజనీరింగ్ పట్టభద్రులు 30 నుంచి 35శాతం ఉంటారని, అంటే సుమారు 3.5 లక్షల మంది ఇంజనీరింగ్ విద్యార్థులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు.

### ఇంజనీరింగ్ విద్యార్థుల్లో నైపుణ్యాల లోపం

ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా 15 లక్షల మంది ఇంజనీరింగ్ విద్యార్థులు పట్టభద్రులవుతున్నారు. ఆంధ్రప్రదేశ్లో దాదాపు 2.5 లక్షల మంది ఇంజనీరింగ్ కళాశాలల నుంచి బయటకు వస్తున్నారు. కానీ 2025లోని అన్స్టాప్ టాలెంట్ రిపోర్ట్ ప్రకారం 83శాతం ఇంజనీరింగ్ పట్టభద్రులు ఉద్యోగం లేదా ఇంటర్న్షిప్ అవకాశాలు పొందలేకపోతున్నారు. ఆస్పైరింగ్ మైండ్స్ నివేదిక ప్రకారం 80శాతం ఇంజనీరింగ్ విద్యార్థులకు సాఫ్ట్వేర్ ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలు లేవు. ఏఐ, మెషిన్ లెర్నింగ్, డేటా ఇంజనీరింగ్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి రంగాల్లో నైపుణ్యాల లోపం ఈ సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది.

### డిగ్రీ విద్యార్థుల పరిస్థితి

ఇంజనీరింగ్ విద్యార్థులతో పాటు, బీకాం, బీఎస్సీ, బీఏ వంటి సాంప్రదాయ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు కూడా ఉద్యోగ రహితంగా ఉన్నారు. ఎకనామిక్ సర్వే 2023-24 ప్రకారం దేశవ్యాప్తంగా 51.25శాతం డిగ్రీ పట్టభద్రులు మాత్రమే ఉద్యోగ అర్హత కలిగి ఉన్నారు. ఆంధ్రప్రదేశ్లో ఏటా 3 నుంచి 4 లక్షల మంది డిగ్రీ విద్యార్థులు పట్టభద్రులవుతున్నారు, కానీ వీరిలో 60-65శాతం మంది నైపుణ్యాల లోపం వల్ల ఉద్యోగాలు సాధించలేకపోతున్నారు. సాఫ్ట్వేర్ రంగంలో డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ మార్కెటింగ్ వంటి నైపుణ్యాలు లేకపోవడం వీరి అవకాశాలను తగ్గిస్తోంది.

### పల్నాడు జిల్లాలో

జిల్లాలో 2024 సంవత్సరం డేటా ప్రకారం దాదాపు 1.5 లక్షల మంది పట్టభద్రుడు ఉన్నారు. ఇందులో ఏ స్కిల్స్ లేని విద్యార్థులు 90,000 మంది ఉన్నారు. ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులు దాదాపు 25,000 మంది ఉన్నారు. ఇంజనీరింగ్ తో పాటు డిగ్రీ, మరియు ఇతర కోర్సులను అందించే కళాశాలల నుంచి ప్రతి సంవత్సరం సుమారు 10,000-15,000 మంది విద్యార్థులు పట్టభద్రులై కళాశాలల నుంచి బయటకు వస్తున్నారని అంచనా ఉంది. ఇందులో ఇంజనీరింగ్ పూర్తిచేసిన విద్యార్థులు 3,000 మంది. డిగ్రీ విద్యార్థులు (బీకాం, బీఎస్సీ, బీఏ) 10,000 మంది. ఇతర కోర్సులు (పీజీ, డిప్లొమా, వృత్తి కోర్సులు) సుమారు 2,000 మంది ఉన్నారు.

### సాఫ్ట్వేర్ రంగంలో ఖాళీలు

సాఫ్ట్వేర్ రంగంలో ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా ఉన్నప్పటికీ, నైపుణ్యాల లోపం వల్ల ఈ ఉద్యోగాలు ఖాళీగా ఉంటున్నాయి. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వంటి నగరాల్లోని సాఫ్ట్వేర్ కంపెనీలు ఏటా వేల సంఖ్యలో ఉద్యోగ ఖాళీలను ప్రకటిస్తున్నాయి. ఉదాహరణకు ఏఐ, డేటా సైన్స్, క్లౌడ్ కంప్యూటింగ్ రంగాల్లో 2024లో దేశవ్యాప్తంగా 2 లక్షలకు పైగా ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని నివేదికలు చెబుతున్నాయి. కానీ అర్హత కలిగిన అభ్యర్థులు లేకపోవడంతో ఈ ఖాళీలు భర్తీ కావడం లేదు.




### ప్రభుత్వ, విద్యాసంస్థల వైఫల్యం

ప్రభుత్వ రంగ విద్యాసంస్థలు మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలను రూపొందించడంలో విఫలమవుతున్నాయి. ఇంజనీరింగ్ కళాశాలల్లో ఏఐ, మెషిన్ లెర్నింగ్, బ్లాక్చెయిన్ వంటి ఆధునిక సాంకేతికతలపై శిక్షణ ఇవ్వడం తక్కువ. స్కిల్ ఇండియా వంటి కార్యక్రమాల ద్వారా శిక్షణ పొందినవారిలో కేవలం 15శాతం మందికి మాత్రమే స్థిరమైన ఉద్యోగాలు లభిస్తున్నాయి. ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికీ ఈ కేంద్రాలు పరిశ్రమలతో సమన్వయం లేకుండా పనిచేస్తున్నాయి. ఫలితంగా విద్యార్థులు సాంకేతిక రంగంలో అవసరమైన స్కిల్స్ను అభివృద్ధి చేసుకోలేకపోతున్నారు.

### సామాజిక ప్రభావం

నిరుద్యోగ సమస్య సామాజికంగా కూడా తీవ్ర ప్రభావం చూపుతోంది. ఉద్యోగాలు లేక ఖాళీగా ఉన్న యువత మానసిక ఒత్తిడికి గురవుతూ చెడు వ్యసనాలకు లోనవుతున్నారు. ఎన్సీఆర్బి( నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో) నివేదిక ప్రకారం నిరుద్యోగం అధికంగా ఉన్న రాష్ట్రాల్లో దోపిడీలు, దొంగతనాలు, హత్యలు వంటి నేరాలు పెరుగుతున్నాయి.

### పరిష్కార మార్గాలు

ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలల్లో ఏఐ, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి ఆధునిక రంగాలకు సంబంధించిన పాఠ్యాంశాలను ప్రవేశపెట్టాల్సి ఉంది. విద్యాసంస్థలు, సాఫ్ట్వేర్ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకొని, ఇంటర్న్షిప్, శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాల్సి ఉంది. ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను పరిశ్రమలతో సమన్వయంతో నడపాల్సి ఉంది. స్టార్టప్ ఇండియా వంటి కార్యక్రమాల ద్వారా నిధులు, మానిటరింగ్ వ్యవస్థను బలోపేతం చేయాల్సి ఉంది. నిరుద్యోగ సమస్యను అధిగమించాలంటే విద్యా విధానంలో సంస్కరణలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, పరిశ్రమలతో సమన్వయం ఎంతైనా అవసరం. ప్రభుత్వం, విద్యాసంస్థలు, పరిశ్రమలు కలిసి పనిచేస్తేనే యువతకు ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుంది.

# చదువు, అభివృద్ధి సంతోషంగా జరగాల్సిన ప్రక్రియ

## విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య
## విజ్ఞాన్స్లో ప్రారంభమైన బీటెక్ ఫస్టియర్ తరగతులు

**చేబ్రోలు, మేజర్ న్యూస్:** విద్యార్థుల్లో చదువు, అభివృద్ధి అనేది సంతోషంగా జరగాల్సిన ప్రక్రియని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య పేర్కొన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ గురువారం నుంచి బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులను ప్రారంభించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ తమ యూనివర్సిటీలో విద్యార్థులను చేర్పించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రత్యేకంగా నిర్వహిస్తున్న పంచసూత్రాల (1.ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్, 2.ప్లానింగ్, ట్రైనింగ్, కమ్యూనికేషన్ సిస్టమ్, 3.కౌన్సిలింగ్ సిస్టమ్, 4.సీఆర్టీ తరగతులు, 5. బోధన పద్ధతి) వల్లే తమ దగ్గర చదివిన విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని పేర్కొన్నారు. తల్లిదండ్రులందరూ మీ పిల్లలను బాగా ప్రోత్సహించినట్లైతే వారు ఆరోగ్యంగా, మానసికంగా, సర్వతోముఖంగా అభివృద్ధి చెందుతారని తెలియజేసారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఫిజికల్ ఫిట్నెస్కు క్రెడిట్స్ను అందిస్తున్నామని వెల్లడించారు.




విద్యార్థులందరూ చదువులో మాత్రమే కాకుండా సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటేనే మంచి ప్రొఫైల్ డెవలప్ అవుతుందని వారిలో కమ్యూనికేషన్, టీమ్ స్పిరిట్ పెంచడానికి యూనివర్సిటీలో ఎప్పుడూ ఏదో ఒక ఈవెంట్స్ను నిర్వహిస్తామని తెలియజేసారు. ఇప్పటివరకు విద్యార్థులు పరీక్షలు రాయడానికే మాత్రమే ప్రిపేర్ అయ్యింటారని, ఇప్పటినుంచి మాత్రం జీవితంలో నెగ్గడానికి ప్రిపేర్ అవ్వాలని పిలుపునిచ్చారు. తమ యూనివర్సిటీలో చదువుకున్న విద్యార్థులలో 90 శాతం మంది పిల్లలకు మల్టీనేషనల్ కంపెనీలలో ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. తమ యూనివర్సిటీలో కౌన్సిలింగ్ సిస్టంద్వారా ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక అ్యధ్యాపకుడిని నియమిస్తామని చెప్పారు. దీని ద్వారా విద్యార్థులను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసి వారి అభ్యున్నతికి, పరిపూర్ణ వ్యక్తిత్వ నిర్మాణానికి తోడ్పడుతామన్నారు. తమ యూనివర్సిటీలో పనిచేసే అధ్యాపకులు ప్రస్తుతం అందుబాటులో ఉన్న టెక్నాలజీలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవడం వలన నూటికి నూరు శాతం ఫలితాలను సాధిస్తున్నామన్నారు. అనంతరం వివిధ కంపెనీలలో అత్యధిక వార్షిక వేతనాలకు ఎంపికైన విద్యార్థుల తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, తల్లిదండ్రులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.